వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 225
పేజీలు : 08 | వెల: రూ.5/-
శుక్రవారం
జూన్ 06, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## ఆరోగ్యవంతమైన నగరాన్ని నిర్మిద్దాం

- మేయర్ గుండు సుధారాణి
- కమిషనర్ తో కలిసి మెగా ఆరోగ్య శిబిరం ప్రారంభం

8లో..

# బుద్ధి మారడం లేదు



- ప్రముఖ కంపెనీల పేర్లతో నాసిరకం విత్తనాల విక్రయం
- కాలం చెల్లిన పురుగు మందుల అమ్మకాలు
- రైతులను నట్టేట ముంచుతున్న కేటుగాళ్లు
- పరకాల, గీసుగొండలో టాస్క్ ఫోర్స్ దాడులు
- రూ.63.62 లక్షల విలువైన నకిలీ విత్తనాల స్వాధీనం
- పోలీసుల అదుపులో ఏడుగురు



నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవంటూ ప్రభుత్వం ఒకవైపు హెచ్చరికలు జారీ చేస్తున్నా కాసులకోసం కక్కుర్తి పడుతున్న కొందరి బుద్ధి మారడం లేదు. ఇప్పటికే జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాల వారీగా విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అక్రమాలకు పాల్పడితే లైసెన్స్ లు సైతం రద్దు చేస్తామంటూ ప్రకటించినప్పటికీ కేటుగాళ్లలో మార్పు రావడం లేదు. అన్నదాతలను దగా చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ప్రముఖ కంపెనీల పేర్లతో నాసిరకం విత్తనాలు విక్రయించడంతోపాటు కాలం చెల్లిన పురుగు మందులను అమాయకులైన రైతన్నలకు అంటగడుతూ కోట్లకు పడగెత్తుతున్నారు. దీంతో గురు, శుక్రవారాల్లో టాస్క్ ఫోర్స్, పరకాల, గీసుగొండ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో విస్తృతంగా దాడులు నిర్వహించి రూ.63.62 లక్షల విలువైన 166 కిలోల నాసిరకం విత్తనాలు, 800 లీటర్ల గడ్డి మందు, కాలం చెల్లిన పురుగు మందులతోపాటు నకిలీ పురుగు మందుల తయారీకి ఉపయోగించిన సామగ్రి, ఏడు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు బాధ్యులైన ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు.

- వరంగల్ వాయిస్, క్రైం

వివరాలు2లో..



8లో..

## సమగ్ర వ్యవసాయ విధానంతో అధిక లాభాలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ఘనంగా వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర



2లో..

## గుడిసె వాసులకు పట్టాలు

- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి
- మేయర్ గుండు సుధారాణితో కలిసి కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన



8లో..

## 249 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

- పట్టాలు పంపిణీ చేసిన నేతలు
- ఈ ప్రాంత బిడ్డగా మీకు రుణపడి ఉంటా : ఎంపీ డా.కడియం కావ్య




8లో..

## గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు